కృష్ణార్జున్‌రావుకు 'రేగా' పరామర్శ

కందుల కృష్ణార్జున్‌రావును పరామర్శిస్తున్న రేగా కాంతారావు

అశ్వాపురం, ఏప్రిల్ 13: ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కందుల కృష్ణార్జున్‌రావును మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పరామర్శించారు. శనివారం వారి ఇంటికి వెళ్లిన రేగా కృష్ణార్జునరావును పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మణుగూరు జడ్పీటీసీ పోశం నరసింహారావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రేపు బీఆర్ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న బోయినపల్లి సుధాకర్‌రావు

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 13: మండలంలోని పెంట్లం గ్రామంలో ఈ నెల 15న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల సమాయత్తం కోసం జరిగే ఈ సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరుకానున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. నాయకులు అయిలూరి కృష్ణారెడ్డి, వీరబోయిన వెంకటేశ్వర్లు, తిరునహరి రంగ, రామకృష్ణ, రాఘవులు, పెద్ద గొండ్ల పుల్లారావు, పర్సా మాధవరావు, గోపీనాథ్, అప్పారావు, చల్లా రాంబాబు, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, వాడే రాంబాబు, హరి పాల్గొన్నారు.

'ఆర్టీసీ కార్గో, పోస్టల్, ఆన్‌లైన్ ద్వారానే తలంబ్రాలు'

భద్రాచలం, ఏప్రిల్ 13: ఆర్టీసీ కార్గో సర్వీస్, పోస్టల్ సర్వీస్, ఆన్‌లైన్ (https://bhadradritemple.telangana.gov.in), దేవస్థానం ప్రచార శాఖ ద్వారా మాత్రమే భద్రాద్రి రామయ్య కల్యాణ ముత్యాల తలంబ్రాలను విక్రయిస్తున్నట్లు దేవస్థానం ఈవో రమాదేవి శనివారం తెలిపారు. ఇతర పేర్లతో మోసపూరితంగా విక్రయించే ప్రైవేట్ వ్యక్తులు, భక్త సమాజం నుంచి కొనుగోలు చేయవద్దని ఆమె కోరారు.

అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు

ఆలయ ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులు, దుకాణదారులు, తోపుడు బండ్ల వారు స్వామి ప్రసాదాల పేరుతో లడ్డూ, పులిహోర భక్తులకు విక్రయించకుండా నిషేధించినట్లు దేవస్థానం ఈవో రమాదేవి శనివారం తెలిపారు. ఎవరైన నిబంధనలను అతిక్రమించి విక్రయిస్తున్నట్లు దేవస్థానం దృష్టికి వచ్చినట్లయితే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది.ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయుటకొని **బండారి సాహితి** W/o: **బండారి బలరామ్**, వయస్సు : 36సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 2-175, మల్లెలమడుగు గ్రామం, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు, ఖమ్మం, బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలో గల అశ్వాపురం మండలం, నెల్లిపాక శివారు మల్లెలమడుగు గ్రామపంచాయతీలో గల ఇ.నెం. 2-175, **డాక్యుమెంట్ నెం. 51/2024,** భాళీ స్థల విస్తీర్ణము : 126.66 చ॥గ॥ గల అందులో నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ కట్టుబడి విస్తీర్ణము : 550.25 చ॥అ॥, లెట్రిన్ బాత్‌రూమ్ : 27.72 చ॥అ॥, నెల్లిపాక శివారు మల్లెలమడుగు గ్రామపంచాయితీకి చెందిన స్థిరాస్తికి హద్దులు : **తూర్పు:** గ్రామపంచాయితీ రోడ్డు (30అ॥), **పడమర :** బోడా సుజాత గారి ఇల్లు (30అ॥), **ఉత్తరం :** గ్రామపంచాయితీ రోడ్డు (38అ॥), **దక్షిణము :** పురం కృష్ణయ్య గారి ఇల్లు (38అ॥).

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

కమిటీకి అభినందన

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 13: కొత్తగూడెం బార్ అసోసియేషన్ నూతన కమిటీకి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అభినందనలు తెలిపింది. బార్ అసోసియయేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ ఆర్ రవిచంద్రను మహాసభ పట్టణ అధ్యక్షుడు దారా నగేశ్, ప్రధాన కార్యదర్శి జూలూరు ఆనంద్ శనివారం కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. మహాసభ సభ్యులు మేడా గణేష్, దారా రమేష్, పల్లపోతు ప్రేమ్‌సాయి, డీఎస్ఎస్‌వీఎంకే బాబు, వారణాసి గిరి, కొదుమూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★I, **SRIPATHI PANDITHARAJULA RITHIN KOUSHIK** CHANGED MY NAME AS **SRIPATHI PANDITARADHYULA RITHIN KOUSHIK**, S/o. SRIPATHI PANDITARADHYULA SAMBASIVUDU, R/o. H.NO. 9-34/1, PRASANTHI NAGAR LAXMIDEVI PALLI, KOTHAGUDEM - 507101, BK.DIST.

PASSPORT LOST

I, **GULAM SAMDANI,** S/o. GULAM MOHIUDDIN, R/o. H.No. 8-9-1N0001, INSIDE FORT, KHAMMAM URBAN, Khammam CITY & Khammam Dist that while shifting my home in Khilla Bazar from rented house to own house lost my Passport **(No: E3410589)** Those who found it please inform to below numbers
Cell : 9293712198

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'మధ్యాహ్న' బిల్లులు స్వాహా

- ఏడాదిగా విద్యార్థులకు భోజనం పెట్టకుండానే టీచర్ విత్ డ్రా
- ఎంఈవో తనిఖీలో విస్తుపోయే నిజాలు చెప్పిన గ్రామస్తులు
- ఉపాధ్యాయుడికి షోకాజు నోటీసు జారీ చేసిన అధికారులు

మధ్యాహ్న భోజనం పెట్టడంలేదనే విషయాన్ని ఎంఈవోకు వివరిస్తున్న విద్యార్థులు

గుండాల, ఏప్రిల్ 13: సర్కారు బడుల్లో డ్రాపౌట్లు తగ్గించి విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తుండగా ఓ ఉపాధ్యాయుడి నిర్లక్ష్యంతో మధ్యాన భోజన పథకం అబాసుపాలైంది. పాఠశాలకు రాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడిపై గ్రామస్తుల ఫిర్యాదుతో ఎంఈవో శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. దీంతో విస్తుపోయే నిజాలు వెలుగులోకొచ్చాయి. మండలంలోని నాగారం మండల పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు విధుల పట్ల నిర్లక్షం విద్యార్థులకు శాపంగా మారింది. ఎంఈవో పాఠశాల తనిఖీలో ఉపాధ్యాయుడు గైర్హాజరు కావడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏకంగా ఈ విద్యాసంవత్సరం ఆరంభం నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిచకుండానే అందిస్తున్నట్లుగా నకిలీ బిల్లులు తయారు చేసి నగదు కాజేశాడని గ్రామస్తులు ఎంఈవోకు తెలియజేశారు. నెలలో నాలుగు రోజులు పాఠశాలకు వస్తున్నారని వివరించారు. కాగా, పాఠశాల రికార్డులకు, ఆన్‌లైన్ రికార్డులకు, మధ్యాహ్న భోజన రికార్డులకు పొంతన లేకపోవడం, విధుల పట్ల ఆ టీచర్ నిర్లక్షంగా వ్యవహరించడం వంటి అంశాలు ఎంఈవో గమనించారు. వెంటనే సదరు ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఇవే విషయాలను డీఈవో దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఎంఈవో పెండెకట్ల కృష్ణయ్య తెలిపారు.

ఎమ్మెల్యేలు ఆదినారాయణ, పాయం ప్రత్యేక పూజలు



చండ్రుగొండ, పినపాక, ఇల్లెందు రూరల్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, డీ వెంకటేశ్వరరావు

చండ్రుగొండ/ పినపాక/ ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 13: అశ్వారావుపేట, పినపాక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తమ ప్రాంతాల్లో శనివారం జరిగిన వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చండ్రుగొండ మండలంలోని టేకులబంజర శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శనివారం జరిగిన నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే, పినపాక మండలంలోని జానంపేట, గాండ్లబయ్యారం గ్రామాల్లో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం జరిగాయి. ఈ వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా, ఇల్లెందు మండలం సత్యనారాయణపురం కోదండ రామాలయంలో విఘ్నేశ్వరుడు, సరస్వతి దేవతామూర్తుల విగ్రహాలకు శనివారం గ్రామస్తులు ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఎదురుకాల్పుల్లో తప్పించుకున్న మావోయిస్టులు

- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ధమ్‌తారి జిల్లాలో ఘటన
- మావోల వస్తు సామగ్రిని స్వాధీనం చేసుకున్న జవాన్లు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 13 : ముఖ్య నాయకులు సమావేశం నిర్వహిస్తున్నారనే పక్కా సమాచారంతో భద్రతా దళాలు అటవీ ప్రాంతాన్ని ముట్టడించాయి. దీంతో జవాన్ల రాకను గమనించిన మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే పారిపోయారు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ధమ్‌తారి జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. ధమ్‌తారి జిల్లా ఉదంతి సీతానది ప్రాంతంలో మావోయిస్టు ముఖ్య నాయకులు సమీక్ష నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ధమ్‌తారి, గరియాబంద్ డీఆర్‌జీ భద్రతా దళాలు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో తంగ్రిడోంగ్రి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య సుమారు 30 నిమిషాలపాటు కాల్పులు జరిగినట్లు సమాచారం. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు ఆ ప్రాంతం నుంచి పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని గాలింపు చర్యలు చేపట్టారు. అయితే భద్రతా దళాల రాకను ముందే పసిగట్టిన ముఖ్య నాయకులు అక్కడి నుంచి పారిపోగా.. వారిని దారి మళ్లించేందుకు మావోయిస్టులు కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం నుంచి మావోయిస్టులకు సంబంధించిన వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనం చేసుకున్నారు.

'వేసవిలో జాగ్రత్తలు పాటించాలి'

ములకలపల్లి, ఏప్రిల్ 13: ప్రస్తుతం వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంగపేట పీహెచ్‌సీ వైద్యుడు సాయి కల్యాణ్ సూచించారు. గుండాలపాడు, పగడాలనగర్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన వైద్యశిబిరాల్లో ఆయన రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎండలున్న సమయంలో బయటకు రాకుండా ఉండాలని, వచ్చిన సమయంలో తగినంత మంచినీటిని తాగాలని, ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రేపు కంటి వైద్య శిబిరం

గుండాల, ఏప్రిల్ 13: వాసవీ క్లబ్ గ్రీన్ ఫీల్డ్ ఆధ్వర్యంలో సోమవారం గుండాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వాసవీ క్లబ్ గ్రీన్ ఫీల్డ్ అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పుల్లఖండ ఉపేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

నేడు మహా పడిపూజ

చండ్రుగొండ, ఏప్రిల్ 13: అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా మండలంలోని పోకలగూడెం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వహకులు, ఆలయ కమిటీ బాధ్యులు శనివారం తెలిపారు. తొలుత స్వామి వారి ఊరేగింపు, తరువాత మహా పడిపూజ, ఆ తరువాత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు.

రేపు సర్వసభ్య సమావేశం

చండ్రుగొండ, ఏప్రిల్ 13: ఈ నెల 15న ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అశోక్ శనివారం తెలిపారు. మండలంలోని అన్ని ప్రధాన శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

లెనిన్‌కాలనీలో వైద్య శిబిరం

చర్ల, ఏప్రిల్ 13: మండలంలోని ఆదివాసీ గ్రామం లెనిన్‌కాలనీలో చర్ల (కొయ్యూరు) సీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ శ్రీధర్ ఆదివాసీలకు వివరించారు. శిబిరంలో వైద్య సిబ్బంది వేణుగోపాలకృష్ణ, రాంప్రసాద్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీబాలాజీ స్వామి కల్యాణం

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 13: అన్నపురెడ్డిపల్లి మండలంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పురోహితుడు ప్రసాదాచార్యులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా శ్రీస్వామి వారి కల్యాణం జరిపించారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

అశ్వారావుపేట, ఏప్రిల్ 13 : ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రామన్నపాలెం కాలనీకి చెందిన బొంతి రాణి కుమార్తె అనూష (28)ను ఖమ్మం జిల్లా మధిర మండలం ఇల్లూరి గ్రామానికి చెందిన నాగరాజు ఇచ్చి పదేళ్ల క్రితం పెళ్లి చేశారు. లారీ డ్రైవర్‌గా పనిచేసే భర్త మద్యానికి బానిస కావడంతో అనూష అతడి వద్ద నుంచి రెండేళ్ల క్రితం పుట్టింటికి వెళ్లి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. కుటుంబ పోషణ భారం కావడంతో ఈ నెల 9న అశ్వారావుపేట మండలం అల్లిగూడెంలో పామాయిల్ తోటకు కూలీకి వచ్చిన అనూష వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన తోటి కూలీలు తల్లికి సమాచారం ఇచ్చి చికిత్స కోసం అశ్వారావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ ఈ నెల 11న మృతి చెందింది. తల్లి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు తెలిపారు. మృతురాలికి ముగ్గురు సంతానం ఉన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

పాల్వంచ, ఏప్రిల్ 13: ఓ బాధితుడికి పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ ఆర్థిక సాయం అందించారు. కొత్తగూడెం హిందుస్తాన్ ఏజెన్సీ ఉద్యోగి వేణుగోపాల్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల ఆపరేషన్ చేయించుకోడంతో రూ.4 లక్షలు ఖర్చయినా ఆరోగ్యం మెరుగుపడలేదు. వైద్యం ఖర్చులు భారంగా మారాయి. ఈ విషయాన్ని వేణుగోపాల్ కుటుంబీకులు చలువాది ప్రకాష్‌కు తెలిపి సాయం అర్థించారు. ప్రకాష్ వెంటనే స్పందించి తన మిత్రబృందంతో కలిసి రూ.30 వేలను వేణుగోపాల్ భార్య రోహిణికి శనివారం అందించారు.

రెండు లారీలు ఢీ.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

మణుగూరుటౌన్, ఏప్రిల్ 13: మండలంలోని మణుగూరు – ఏటూరునాగారం ప్రధాన రహదారిపై సాంబాయిగూడెం గ్రామం వద్ద రెండు బొగ్గు లారీలు ఢీకొనడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. మణుగూరు నుంచి బీటీపీఎస్‌కు బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ, బీటీపీఎస్ నుంచి మణుగూరుకు వస్తున్న మరో లారీ సాంబాయిగూడెం గ్రామంలోని ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వచ్చి ఢీ కొన్నాయి. దీంతో ఓ లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

పర్ణశాలలో స్వామివారి తిరువీధి సేవ

పర్ణశాల, ఏప్రిల్ 13: స్వామివారి నవనీక ధ్వజారోహణ తిరు కల్యాణ మహోత్సవంలో భాగంగా స్వామి వారికి ఉదయం ఐదు గంటలకు ఆలయంలో తలుపులు తీసి అర్చకులు తిరువారాధన చేశారు. ఏడు గంటలకు బాలభాగ నివేదన, పది గంటల నుంచి యాగశాలలో ద్వార తోరణ పూజ, అంకురార్పణ, స్వామివారి మధ్యాహ్నారాధన, రాజబాబు నివేదన, సాయంకాలం ఆరు గంటలకు తిరువారాధన స్వామివారి తిరువీది సేవ ఆరగింపు, భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం నిర్వహించారు. ఆలయ ముఖ్య అర్చకులు పొడిచేటి రామభ్రదాచార్య స్వామి, శేష కిరణ్ కుమార్ చార్యులు, నర్సింహాచార్యులు, వెంకటాచార్య స్వామి, భరద్వాజాచార్యులు, ఆలయ ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్, ఇన్‌చార్జి ప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై రాళ్లు తొలగించుకున్న గ్రామస్తులు

జూలూరుపాడు, ఏప్రిల్ 13: మండలంలోని వీరభద్రాపురం – సూరారం గ్రామాల మధ్యన సీతారామ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. తవ్వకాల నుంచి బయటపడిన రాళ్లను నిర్మాణ సిబ్బంది సమీపంలోని రహదారిపై పడేశారు. ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న ఈ రాళ్లను గుండెపుడి గ్రామస్తులు శనివారం శ్రమదానంతో తొలగించారు. వీటిని తొలగించినా అధికారులకు ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోలేదని, దీంతో తామే తొలగించామని ఆ గ్రామస్తులు చెప్పారు. పావులూరి రామలింగయ్య, యండపల్లి రామయ్య, వేల్పుల గోపాలకృష్ణ, తాటి సీత, వేల్పుల పద్మ, పుష్ప, సీత తదితరులు పాల్గొన్నారు.

'అటవీ స్థలాన్ని కాంగ్రెస్ నేతలు ఆక్రమిస్తున్నారు'

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 13: కాంగ్రెస్ నేతలు సహా మరికొంతమంది కలిసి అటవీ స్థలాన్ని ఆక్రమిస్తున్నారని ఎంపీటీసీ దాస్యం ప్రమోద్‌కుమార్ అన్నారు. మండలంలోని ఆజాద్‌నగర్‌లో కాంగ్రెస్‌కు చెందిన కొంతమంది నాయకులు అటవీ శాఖ స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. ఆ స్థలం వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 603 స్థలంలో నూతన పంచాయతీ భవనం నిర్మించేందుకు పాయం స్వాతి ప్రయత్నించగా అటవీశాఖ అధికారులు అడ్డుకొని ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దన్నారని అన్నారు. కానీ ఆమె భర్త ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకుడు రాంబాబు, మల్లేశ్ కలిసి స్థలం తమదంటూ రాత్రిపూట జేసీబీతో చదును చేశారన్నారు. అందులోని మంచినీటి బోరును సైతం తొలగించారన్నారు. అటవీ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

ఉన్నత చదువుల కోసం విద్యార్థికి ఆర్థికసాయం

చర్ల, ఏప్రిల్ 13: మండలంలోని పూసుగుప్ప గ్రామానికి చెందిన మడకం సూరిబాబు ఉన్నత చదువుల నిమిత్తం మదర్‌థెరిసా చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు రూ.44 వేలను శనివారం అందజేశారు. సూరిబాబును 2015లో మదర్‌థెరిసా చారిటబుల్ ట్రస్ట్ దత్తత తీసుకుందని ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి అన్నారు. అప్పటి నుంచి సూరిబాబు చదువులకు అవసరమైన సాయాన్ని అందజేస్తున్నామన్నారు. సభ్యులు కోమటిరెడ్డి, చైతన్య, నాగరాజు, సాయికుమార్, సతీశ్, బూరం నవీన్, వెంకన్న, చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు.

శ్రీరామ రక్షాస్తోత్రం పుస్తకాలు వితరణ

పుస్తకాలు అందుకుంటున్న ఈవో, అధికారులు

భద్రాచలం, ఏప్రిల్13: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 17న నిర్వహించే శ్రీరామ నవమి మహోత్సవం సందర్భంగా 30వేల శ్రీరామ రక్షా స్తోత్రం పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయాలని కోరుతూ రాజమండ్రికి చెందిన పురాణపండ శ్రీనివాస్ శనివారం దేవస్థానం ఈవో ఎల్ రమాదేవికి అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భద్రాచలం, ఏప్రిల్ 13: కొర్రాజుల గుట్ట సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతు పనులు చేస్తున్న కారణంగా పట్టణంలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని విద్యుత్ డీఈ జీవన్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

బూర్గంపహాడ్, ఏప్రిల్ 13: మండలంలోని నాగినేని ప్రోలురెడ్డిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ మదర్ వర్క్‌షాప్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రీస్కూల్ పిల్లల తల్లులకు న్యూట్రిషన్ హెల్త్, బ్యూటిషియన్ టైలరింగ్ క్రాఫ్ట్‌పై సీడీపీవో ప్రమీల అవగాహన కల్పించారు. సదస్సులో ఐటీసీ ఎన్‌జీవో మాస్టర్ ట్రైనర్ రాధ, సూపర్‌వైజర్ సక్కుబాయి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ వేడుక

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 13: మండలంలోని లక్ష్మీదేవిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల/కళాశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) 11వ ఆవిర్భావ వేడుకలను ఉపాధ్యాయులు జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, టీఎస్‌యూటీఎఫ్ గురుకులాల విభాగం రాష్ట్ర కార్యదర్శి కత్తి శ్యాంసన్, సభ్యులు దేవిశ్రీ, ఆర్.కృష్ణ, పుల్లారెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రారంభం

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 13: మండలంలోని మారుమూల శివారు గ్రామాల్లో నీటి ఎద్దడి నివ